ఆదిలాబాద్ సూర్య
www.suryaa.com
సోమవారం 07 ఏప్రిల్ 2025 పేజీలు 06
★ మంచిర్యాల ★ నిర్మల్ ★ కొమురం భీం ఆసిఫాబాద్




### అంగరంగ వైభవంగా

# రాముని కళ్యాణం

**- భక్తులతో కిటకిటలాడిన కళ్యాణ మండపం**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

స్వస్తిశ్రీ విశ్వవసు నామ చైత్ర శు, నవమి సంవత్సరం ఆదివారం అభిజిత్ లగ్న సుముహుర్తమున శ్రీ సీతరాముల కళ్యాణ మహెూత్సవం



అత్యంత వైభవంగా జరిగింది. ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ శ్రీ కోదండరామాలయం ఆవరణలోనీ కళ్యాణ మండపంలో వేద పండితులు నిమ్మకంటి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో రాజశేఖర్ శర్మ, పూర్ణచందర్,శిరిష్ శర్మ,అభయ్ ఆచార్య ,నరేష్ శర్మ, విజయ్ కుమార్, ఆనంద్, ఆచార్య తిరుపతి లు వేదమంత్రోత్సవాల నడుమ సీతారాముల కళ్యాణ మహెూత్సవ వేడుక కమనీయంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు వినాయక్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ వేడుకకు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ( మిగితా...2లో )

## బిజెపితోనే దేశం అభివృద్ధి

**- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**నిర్మల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యమని బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. ఎక్కడో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకొరావడం మోదీ నాయకత్వం వల్లే సాధ్యం అయిందని అన్నారు. ముచ్చట మూడో సారి అధికారంలోకి వచ్చి, ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.



పార్టీ పటిష్టతకు భరతమాతకు నిస్వార్థ సేవలు చేసి తమ జీవితాలను త్యాగం చేసిన పార్టీ వ్యవస్థాపక సభ్యులకు, కోట్లాదిమంది నిస్వార్థ కార్యకర్తలను గుర్తు చేసుకొని వారికి నివాళులు అర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించడం కొరకు కృషిచేసిన ప్రతీ ఒక్కరిని గుర్తుచేసుకోవాలని, వికసితభారత్ 2047 లక్ష్యాన్ని సాధించడానికి మనమంతా సంకల్పాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్య నారాయణ గౌడ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తో పాటు కౌన్సిలర్లు, పట్టణ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో రామ మందిరం కట్టి తీరతాం

**-ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**




**భైంసా టౌన్,ఏప్రిల్ 04,సూర్య మేజర్ న్యూస్**

ఎన్ని అడ్డంకులు వచ్చిన భైంసా పట్టణంలోని రాంలీల మైదానంలో వచ్చే రామనవమికి రామ మందిరాన్ని నిర్మించి తీరుతామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.రాం లీలా మైదానంలో శ్రీ రామనవమి శోభ యాత్ర ముగింపు కార్యక్రమనికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొన్ని ఆవాంతరాల వల్ల ఆలయ నిర్మాణం ప్రారంభం కాలేదని,త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ధర్మ రక్షణ కోసం పని చేస్తున్న హిందూ వాహిని కార్యకర్తల కు అండగా ఉంటానన్నారు.ప్రతి హిందువు భగవద్గిత, హనుమాన్ చాలీసా,గాయత్రీ మంత్రం పఠనం చేసి సన్మార్గంలో పయనించాలన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**-పట్టు వస్త్రాలు సమర్పించిన సింగరేణి అధికారులు**

**నస్పూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీ సీతారాముల కళ్యాణం నస్పూర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వర దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి.సూర్యనారాయణ-మాలతి శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్- ఉమా రాణి దంపతులు సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పూజారులు కళ్యాణ మహెూత్సవాన్ని అత్యంత అంగరంగ వైభవంగా కన్నులపండువలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కేవీ. రెడ్డి దంపతులు, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు టి.శ్రీనివాస్ దంపతులు, ఏవీ. రెడ్డి దంపతులు, ఏజీఎం ఫైనాన్స్ బీభత్సా దంపతులు, ఎస్ టీపిపి ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్ దంపతులు, డీజీఎం ఐఈడి కె.చిరంజీవులు దంపతులు, ఏరియా స్టోర్స్ మల్లయ్య గ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## సింగరేణి వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల పదోన్నతులను వెంటనే ప్రకటించాలి

**- ఎస్సిఎంకెఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో డైరెక్టర్ పి అండ్ పి, పిఏ అండ్ డబ్ల్యు ఎన్ వెంకటేశ్వర్లుకు రామగుండం పర్యటనలో మెమోరాండం ఇచ్చిన అనంతరం ఎస్సిఎంకెఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ.. శ్రీరాంపూర్ ఏరియాలో గత 4సంవత్సరాల నుండి పై క్యాటగిరీలలో యాక్టింగ్ చేయుచున్న కార్మికులకు ఇప్పటి వరకు పదోన్నతులు ఫ్యాన్ ఆపరేటర్స్, బిట్ శార్పనర్స్ వివిధ ఖాళీలను ప్రకటించకుండ, పదోన్నతులు



కల్పించకుండ శ్రమ దోపిడి చేస్తున్న సింగరేణి యాజమాన్యం వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, డైరెక్టర్ దృష్టికి తీసుకుపోయిన వెంటనే తగు చర్యలు తీసుకొని పదోన్నతులు కల్పించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. సింగరేణి సంస్థలో పారదర్శకంగా పదోన్నతులు కల్పించాలని, ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలని కోరినారు. సింగరేణి సంస్థలో గైర్హాజర్ రకరకాల పేర్లతో విచారణ పేరుమీద కార్మికులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తు గైర్హాజరు పేరుతో ఉద్యోగాలకు ఉద్వాసన పలికి డిస్మిస్ చేయడం సరియైన విధానం కాదని అనారోగ్య కారణాలతో ఉన్నప్పటికీ కూడా విచారణ పెర్ఫార్మెన్స్ అనే పేరుతో ఉద్వాసన పలుకుతున్న సింగరేణి యాజమాన్యం వైఖరిని పునసమీక్షించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో నాతాడి శ్రీధర్ రెడ్డి శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు, తిరునహరి కిరణ్ కుమార్, బుర్ర అరుణ్ కుమార్, ఆషాడపు రమేష్, చల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

# రాముని కళ్యాణం

### - భక్తులతో కిటకిటలాడిన కళ్యాణ మండపం

**మొదటి పేజీ తరువాయి...**

సాయంత్రం అంతకు ముందు ఉత్సవ విగ్రహాలతో ఆసిఫాబాద్ లోని తూజులపూర్ మురళి గౌడ్ గృహం నుండి హనుమాన్ దీక్ష పరులు భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ కోదండ రామాలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం, వాసవి క్లబ్, సాయిని సంతోష్ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటినీ పంపిణీ చేశారు. ఈ





వేడుకల్లో మాజీ జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, సినీ దర్శక నిర్మాత దండ నాయకుల సురేష్ కుమార్,మాజీ ఎంపీపీలు మల్లికార్జున యాదవ్ బాలేష్ గౌడ్ ఏఎంసీ మాజీ చైర్మన్ మల్లేష్ కేస్లాపూర్ వీరేంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షులు .ధర్మపురి వెంకటేశ్వర్లు పిన్న వివేక్ ఏకీరాల శ్రీనివాస్ చిలుకురి రాధాకృష్ణ చారి. నాయకులు చిలువేరి వెంకన్న గంధం శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, సిరిపురం భద్రయ్య, చిలుకూరి రవి, శివచందు,శైలేందం,చిప్ప మహేష్,నాగరాజు, జగన్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిధులు తెచ్చింది,

# పనులు పూర్తి చేసింది కాంగ్రెస్ పార్టీనే

### - ఎమ్మెల్యే వివేక్ చిత్ర పటానికి పాలాభిషేకం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేసింది, పనులు పూర్తి చేసింది కాంగ్రెస్ హయంలోనే అని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. గత పన్నెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న బ్రిడ్జి పనులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాలతో చివరిదశకు వచ్చిన నేపథ్యంలో పట్టణ



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ గడ్డం వంశి కృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం ఎంపీగా ఉన్న వివేక్ వెంకటస్వామి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినప్పటికి అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, బాల్క సుమన్ బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపనలు చేసి పనులను నత్త నడకన కొనసాగించి ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, పనుల్లో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవరోధాలు లేకుండా చేసి గెలిచిన సంవత్సరన్నర కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి పనులు పూర్తి చేశారని ఆనందం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చొరవతోనే పనులు పూర్తి అయ్యాయాయని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజరమేష్ కి సిగ్గు లేదా అని మండిపడ్డారు. త్వరలోనే బ్రిడ్జి ప్రారంభం చేసి ప్రాంత ప్రజల చిరకాల కోరికను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తీర్చుతారని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, యాకూబ్ అలీ, కళ్యాణ్, శివకిరణ్, రాజేష్, సుధాకర్, బాణేష్, లాడెన్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## ఈ నెల 8 నుంచి పొన్కల్లో బ్రహ్మోత్సవాలు

**మామడ,ఏప్రిల్06,సూర్య మేజర్ న్యూస్**

మామడలోని పొన్కల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8న



విశ్వక్షేణరాధన, అంకురార్పన, 9న యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, 10న ఉదయం 11గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం, 11న శాంతి పాఠం, దోపొత్సవం, 12న దివ్య విమాన రాథోత్సవం, 13న స్వామి వారి చక్ర తీర్థం,రుత్విక్ సన్మానం,ఉత్సవ పరిసమాప్తి ఉంటుందన్నారు.

## నిజాయితీ చాటుకున్న నిర్మల్ కండక్టర్

**నిర్మల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

భైంసా సర్వీస్ చేస్తుండగా 2వ ట్రిప్‌లో ఆదివారం ఒక మహిళ నిర్మల్



నుండి రాంపూర్ ప్రయాణించి బస్ లోనే పర్స్ మర్చిపోయారు అందులో పదివేల రూపాయలు ఉండెను. ఇట్టి డబ్బుల పర్సును కండక్టర్ నారాయణ, డ్రైవర్ మధు.ఎన్. ఆర్.రెడ్డి పర్సులో ఉన్న పోన్ నంబర్ ఆదారంగా ఆమెను పిలిపించి పది వేల రూ.లు కల పర్సును ఆమెకు ఇవ్వటం జరిగింది.నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బందిని డిపోమేనేజర్ కే.పండరి,అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్ పలువురు అభినందించారు.

## శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక

**సోన్, ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్:** సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.



అధ్యక్షులుగా గోనే నర్సయ్య ఉపాధ్యక్షులుగా భోగ భూమన్న, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ లింగయ్య, సంయుక్త కార్యదర్శిగా కోడూర్ సందీప్, కోశాధికారిగా కస్తూరి రాజు,సభ్యులుగా ఆడేపు ముత్యం,కోడూర్ చంద్రశేఖర్, కోడూర్ లక్ష్మణ్, గాజుల నారాయణ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన సంఘ భవన నిర్మాణంపై చర్చించారు.

## హైవే సమీపంలో గుంతలు పూడ్చి వేత

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల శాసనసభ్యులు కోక్కిరాల ప్రేంసాగర్ ఆదేశానుసారం ఏల్పుల మమత – రవీందర్ సొంత ఖర్చు 45000/- రూపాయలతో సాయి బాబా గుడి వద్ద నేషనల్ హైవే నుండి ప్రగతి స్టేడియం దిగె తోవ



చాలా అధ్వానంగా తయారై నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు గుంతలమయమై గోదావరిఖని వైపు నుండి బెల్లంపల్లి వైపు వర్క్ షాప్ వెళ్ళే కార్మికులు,కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడి వాహనదారులకు యాక్సిడెంట్ అయి చాలా ప్రమాదాలు జరిగినవి. ఇట్టి విషయం స్తానిక మాజీ ప్రజా ప్రతినిధి ఏల్పుల మమత – రవీందర్ దృష్టికి రాగ స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో 45000/- ఖర్చుకు వెనకాడకుండా అట్టి ర్యాంపును ఏర్పాటు చేయనైనది.ఇట్టి కార్యక్రమంలో 6 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిలుక మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పోట్ల చర్ల రాములు, కాంగ్రెస్ నాయకులు శినిగారం భూమయ్య, కాదాసి రాజయ్య,గండు మల్లయ్య, కళ్లపల్లి స్వామి, మొండి, బక్కదట్ల ఓదెలు, రామగిరి మల్లన్న, యువ నాయకులు బస్తీ వాసులు హేమంత్,మహేందర్, అక్షయ్,రవి,ప్రణయ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### .. సీ ఐ కుమారస్వామి

**తాండూర్ , ఏప్రిల్06, సూర్య మేజర్ న్యూస్**

వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు వోడ్నాల భీమయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రావణ్ తన తండ్రి జ్ఞాపకార్థం తాండూర్ మండల కేంద్రం శివాజి చౌక్ (ఐబీ చౌరస్తా) లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాదారం ఎస్ఐ సౌజన్య తో కలిసి ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తున్నట్లు చెప్పారు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అభినవ సంతోష్ కుమార్ రాజ్ కిరణ్ ,ప్రదీప్ రావు,కుమార్ చందు,ప్రశాంత్,కృష్ణమూర్తి ,రాఘవి కుటుంబ సభ్యులు శ్రావణ్ ఆధ్యా సాయి ప్రియ అశ్విని యశోద సంతోషి సురేష్ మౌనిక మనుమడు అర్చన్ తదితరులు పాల్గొన్నారు.



### బెట్టింగ్ నిర్వహించే వారిపై

# ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లావ్యాప్తంగా అక్రమ బెట్టింగ్లు నిర్వహించిన బెట్టింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. యువత విద్యార్థులు అక్రమ బెట్టింగ్ ఆప్స్ కి అలవాటు



పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లతో బెట్టింగ్ కి పాల్పడిన, గేమింగ్ యాప్స్ లలో గేమింగ్ ఆడిన, ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటమని, నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది యువత ప్రజలు ఆన్లైన్ గేమింగ్ బెట్టింగ్ బారినపడి డబ్బు అత్యాశతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నరాని పేర్కొన్నారు.ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై జిల్లా పోలీసుల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పై నిగా పెట్టాలని ప్రతిరోజు పిల్లలు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ ప్లేయింగ్ కార్డ్స్ బెట్టింగ్ యాప్స్ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మరియు ప్రోత్సహించే వారిపై నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహించే వారి పై కేసులు నమోదు చేసామని పేర్కొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

**గుడిహత్నూర్ ఏప్రిల్ 06 మేజర్ సూర్య న్యూస్ :**



మండల కేంద్రంలో లో దేశ రక్షణే ధ్యేయంగా స్థాపితమై ప్రజా సంక్షేమం దేశ నిర్మాణం కోసం అంకితమై కోట్లాది కార్యకర్తల సంఘీభావంతో ప్రపంచంలోని అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గుడిహత్నూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు పార్టీ జెండా పండగ లో పాల్గొన్నారు కార్యకర్తలకు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహానంద్ తో సహా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ్ శైలేందర్ ఎంపీటీసీ జలపతి మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి ఒకరు ఆత్మహత్య

**కాసిపేట, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**
కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామానికి చెందిన దుర్గం రమ్య ( 27) ఆదివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మందమర్రి మండలంకు చెందిన దుర్గం రమ్య కు 2016లో కాసిపేటకు చెందిన రాజమల్లుకు వివాహం జరగగా, కొద్ది రోజుల క్రితం రాజమల్లుకు పక్షవాతం రాగా రమ్య కూలీ పని చేసి, కొంత అప్పు చేసి రాజమల్లుకి చికిత్స చేపించిందని,ఇదే విషయమై తన తండ్రి కుమ్మరి రాజన్నకు చెప్పుకొని బాధపడుతుండేదని, తన భర్త అనారోగ్యం, అప్పుల భాదను భరించలేక జీవితం మీద విరక్తి చెంది తన ఇంటిలో పురుగుల మందు సేవించి వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులు చూసి అంబులెన్స్ లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్ చూసి అప్పటికే ఆమె మరణించిందని ధృవీకరించడాని మృతురాలి తండ్రి కుమ్మరి రాజన్న దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరాంపూర్ డివిజన్లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా అన్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ పి నర్సయ్య స్మారకార్థం క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా డివిజన్లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో దాదాపు 40 శాతం మంది యువ కార్మికులు ఉన్నారని ఈ పోటీల ద్వారా వారి ప్రతిభను కనబరిచి భవిష్యత్తులో సింగరేణి యాజమాన్యం నిర్వహించే పోటీలకు ఎంపిక అయ్యే అవకాశం ఉందని ఈ పోటీల ద్వారా అన్ని గనుల కార్మికులతో సన్నిహిత్యం పెరుగుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని శ్రీరాంపూర్ డివిజన్లోని యువ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీలలో భాగంగా ఆదివారం రోజున ఆర్కె 5గని కార్మికులతో మ్యాచ్ లు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సాకినల నరసయ్య, ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగ్ రావు, ట్రేడ్స్ మేన్స్ ఉపాధ్యక్షులు సురేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అప్రోజ్ ఖాన్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాజ్ కుమార్, నాయకుల అగ్గు శ్రీకాంత్, శ్రీనివాస్, జిపి రావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత సీఆర్ఆర్

### -తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ (మావల),ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**
మాజీ మంత్రివర్యులు, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరిచిపోలేని మహానేత దివంగత చిలుకూరి రామచంద్రా రెడ్డి గారి జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సీఆర్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. వారు చేసిన సేవలను కొనియాడుతూ జోహార్ సీఆర్ఆర్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితం మొత్తం ప్రజా సేవకే అంకితం చేసి, తన చివరి క్షణం వరకు ఆదిలాబాద్ ప్రజల బాగోగులకోసమే పనిచేసిన వ్యక్తి సీఆర్ఆర్ అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన తన రాజకీయ ప్రస్థానంలో ఎంతో మంది నాయకులని క్రమశిక్షణ కలిగిన పార్టీ నాయకులను తయారుచేసిన ఆయనకు సదా రుణపడి ఉంటామని అన్నారు. తన హయాంలో ఎన్నో సాగునీటి ప్రాజక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఆ మహానేత మనమధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు. వారు చూపిన మార్గంలో నడుస్తూ ప్రతీ ఒక్కరు వారి ఆశయసాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజి ఎంపిపి గోవర్ధన, కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్, మాజీ ఎన్ఎస్యు నాయకులు నరసింహా, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, మహ్మద్ వసీముద్దిన్, మద్దెల శ్రీనివాస్, కుదురుపాక సురేష్, జుబేదా, ఖమర్ బేగం, ప్రేమల, బాలకృష్ణ, ఎస్కె రహీం, లస్మన్న, ఎండి ఆఫ్సర్, వెంకటేష్, ముర్తుజా, దినేష్, ఆఫ్సర్ ఖాన్, అలీం,సెముల్లాఖాన్, అడెల్లు, పెటన్న, మన్సుర్ భాయ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## అగ్నివీర్ కు ఎంపికైన యువకులకు ఘనంగా సన్మానం

**కుబీర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**



కుబీర్ మండల కేంద్రంలో అగ్ని వీర్ లో ఎంపికైన మాన్పూర్ సతీష్, శేరే అక్షయ్, ఆకం సాయి ప్రసాద్ అనే యువకులను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ దేశానికి సేవ చేయడం ఒక అదృష్టమని,తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోల్సిక్వర్ సతీష్,అలికే పోతన్న,సూది పిరాజి, కర్రోళ్ల సుదర్శన్,గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**కాగజ్‌నగర్,ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ఎలకపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తో కలిసి ఆవిష్కరించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముని అడుగుజాడల్లో నడిచి, ప్రజలందరూ వారి ఆశయ సాధనకు నడుంబిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘనపురం నాగేష్, చిలువేరు ప్రవీణ్, దూగుంట రాజన్న, భుజంగ రావు, భాస్కర్, వెంకన్న, పురుషోత్తం, నారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన ఏఐటీయుసి

**జైపూర్, ఏప్రిల్ 06 మేజర్ సూర్య న్యూస్ :**



ఇందారం ఉపరితల గనిలో పనిచేస్తున్న ఓబి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన నిరవధక సమ్మెకు ఏఐటీయూసీ నేతలు మద్దతు తెలిపారు.ఆదివారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ బ్రాంచ్ అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్ కార్మికులకు సంఘీభావం తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందారం ఉపరితల గనిలో పనిచేస్తున్న వాల్వో డ్రైవర్లకు వరాహ కంపెనీ యాజమాన్యం కనీస వేతనాలు చెల్లించడం లేదని మండిపడ్డారు.18 నెలలుగా జీతాలు పెంచకుండా వెట్టి చాకిరి చేయించుకున్నారని ఆరోపించారు.వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి తప్పని పరిస్థితులలో సమ్మె చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అండగా ఉంటామని పేర్కొన్నారు. నియోజకవర్గ పాలకులు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## యువకుడు అదృశ్యం

**కాసిపేట, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**
కాసిపేట మండలంలోని మద్దిమాడ గ్రామంకు చెందిన యువకుడు సంద్ర అనీల్ (30 ) శుక్రవారం తన అన్న అశోక్ వద్దకు వెళ్తానని చెప్పి వెళ్లపోయాడని, ఆరోజు నుండి అనిల్ కనబడకపోయేసరికి, తన తండ్రి లక్ష్మణ్ ఆదివారం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## బీటీ రణదివే స్ఫూర్తితో హక్కులను సాధించుకోవాలి

### -సిఐటియు ఆధ్వర్యంలో బీటీ రణదీవే వర్ధంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**
కార్మిక ఉద్యమ నిర్మాత బీటి రణదివే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం వారి న్యాయమైన డిమాండ్ల కోసం రాజీలేని ఉద్యమాలు నిర్మిస్తామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి ఆల్లి రాజేందర్ లు స్పష్టం చేశారు. ఆదివారం రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో




రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటీ రణదీవే దేశ వామపక్ష ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన కార్మిక ఉద్యమ సారధి అని కొనియాడారు. కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం అన్ని కార్మిక సంఘాలను ఏకతాటి పైకి తీసుకువచ్చి ఐక్య పోరాటాలకు నెలవుగా ఉండాలనే ఉద్దేశంతో సిఐటియును స్థాపించడం జరిగిందని తెలిపారు. సిఐటియు స్థాపన అనంతరం జరిగిన మొదటి జాతీయ సమ్మెను ముందుండి విజయవంతం చేయడంలో ఆయన చేసిన కృషిని మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, సిహెచ్పీ పిట్ సెక్రటరీ అయిందాల శ్రీనివాస్, కేకే -5 సెక్రటరీ సంకె వెంకటేష్ , వర్క్ షాప్ పిట్ సెక్రటరీ భరత్, సివిల్ ఫిట్ సెక్రటరీ అంగడి రాజ్ కుమార్, కాసిపేట 2 పిట్ సెక్రటరీ బుద్దే సురేష్, శ్రీనివాస్ ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ పసుపునూటి శ్రీకాంత్, కెకె డిస్పెన్సరీ పిట్ సెక్రటరీ పంగ మల్లేష్, శ్రీకాంత్ కాసిపేట్ 1 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ నాగవెల్లి శ్రీధర్, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్ లతోపాటు ఆర్గనైజర్లు ఆదర్శ్ ధరిశెట్టి సురేష్, లింగాల ఆధారంగా చేసుకొని రమేష్, కలువల శ్రీనివాస్, రాజ్ కుమార్, మనోజ్, అరుణ్, రాంబాబు, తాజుద్దీన్, అల్వాల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం

**జైపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**




జైపూర్ మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం వివిధ గ్రామాల్లోని ఆలయ కమిటీల ఆధ్వర్యంలో దాతల సహకారంతో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా చేపట్టారు.మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఎస్ టి పి పి సీతా రామచంద్రాలయంలో ప్లాంట్ యాజమాన్యం నిర్వహించే కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. శివారం లోని రామాలయం, కిష్టాపూర్ హనుమాన్ ఆలయం, కుందారంలోని హనుమాన్ ఆలయం, శెట్టి పల్లిలోని కోదండరామాలయ ఆలయాల్లో సీతారాముల కళ్యాణం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.పలుచోట్ల నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. మిరియాలు, యాలకులు బెల్లంతో తయారు చేసిన తీయని పానీయాన్ని అందించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. వివిధ స్వచ్ఛంద సంఘాలుకళ్యాణ కార్యక్రమంలో వివిధ సేవలను అందించారు. భక్తి శ్రద్ధలతో ఆయా గ్రామాల్లో నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి అందుబాటులోని పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం అన్నదాన వితరణ చేశారు. చివరగా సాయంత్రం అప్పగింతల కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లోని ప్రధాన వీధుల వెంబడి భక్తజనమంతా శోభా యాత్రను నిర్వహించారు.

## శ్రీరాంపూర్‌లో....

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:** శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆర్కే 6 కృష్ణ కాలనీ శివాలయంలో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ (మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు) ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో అధిక సంఖ్యలో పరిసర ప్రాంత భక్తులు పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆలయ సిబ్బంది భక్తులకు ఎండ తీవ్రతను తట్టుకొనడం కోసం





టెంట్లు వేసి ఎండకు గురికాకుండా చూశారు. రుచికరమైన భోజనంతోపాటు చల్లని మినరల్ వాటర్ ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. నస్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సూరకల రమేష్, నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సూరిమిళ్ళ వేణు, మంచిర్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అడేపు శ్యామల, 3వ వార్డు ఇంచార్జ్ చిందం మల్లేష్, మంచిర్యాల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్, నస్పూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్, శివాలయ గుడి కమిటీ గౌరవ అధ్యక్షులు బరుపతి మారుతి, అధ్యక్షులు కొల్లూరి మల్లేష్, కోశాధికారి బద్రి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బోరే శ్రీనివాస్, గుడి కమిటీ సభ్యులు అడెపు మల్లికార్జున్, రాగిడి రాజు, రామగిరి రాకేష్, కాంతం మహేందర్, రాగిడి రవి తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో....

**జన్నారం, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం జన్నారం మండలంలో శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణ ఉత్తములచే ఘనంగా జరిగాయి. జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలోని రాంనగర్ కాలనీలో గల రామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణం లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యురాలు ఆత్రం సుగుణ వేరువేరుగా పాల్గొన్నారు. ఆలయ ట్రస్టు చైర్మన్ మిక్కిలినేని రాజశేఖర్, ఎమ్మార్ నర్సింగరావు దంపతులు కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన్నారం పంచాయతీతో పాటు, రేండ్లగూడ, చింతగూడ, తిమ్మాపూర్, తపాలాపూర్ తదితర గ్రామాలలో సైతం సీతారాముల కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణ ఉత్తమలచే ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవ వేడుకల్లో తిమ్మాపూర్ ఆలయంలో మాజీ హైకోర్టు న్యాయమూర్తి గుండ చంద్రయ్య పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ శ్రీ రామాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. చెడు మార్గం నుండి మంచి మార్గం వైపు నడవాలన్నారు. నేటి యువత సన్మార్గంలో నడవాలని, సమాజంలో తల్లిదండ్రుల పేరును అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, గుర్రం మోహన్ రెడ్డి, మచ్చ శంకరయ్య, ముత్యం సతీష్, మామిడిపల్లి ఇందయ్య, దుమాల్ల రమేష్, తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ తదితరులున్నారు.

## రామకృష్ణాపూర్‌లో....


**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, విజయగణపతి దేవాలయంలో ప్రధాన పూజారులు వైభవంగా నిర్వహించారు. రాములోరి కళ్యాణాన్ని పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తిలకించారు. రాములోరి కళ్యాణ మహోత్సవంలో మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ దంపతులు పాల్గొని దేవతా మూర్తుల తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మజ్జిగ, మంచినీటి సౌకర్యాలను కల్పించారు.

## కౌటాలలో....

**కౌటాల, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాలలో హనుమాన్ మందిర్ ఆలయాలలో, కౌటాల మండల.కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలను చాలా ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను కౌ టా ల గ్రామంలో భక్తులు, మహిళా భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్తులు కలిసి బుధవారం ఉదయం సీతారాములను మంగళ హారతులతో, భాజా భజంత్రీలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారూ హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించి సీతారాముల పట్టు వస్త్రాలు తీసుకొచ్చి వేద బ్రహ్మనులు, వివిధ గ్రామాల భక్తబృందం, భక్తశిరోధిపతుల తో కళ్యాణ మహోత్సవం భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా జరిపించారు.

## నస్పూర్‌లో....

**నస్పూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్ :**



స్థానిక షిర్కే కాలనీ, శ్రీరాంపూర్ కాలనీలోని కోదండ రామాలయంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్, కౌన్సిలర్ వంగ తిరుపతి, టీజీబీకేఎస్ కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, మాజీ బ్రాంచ్ కార్యదర్శి గద్దం మైపాల్ రెడ్డి, యువ నాయకుడు రమణారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లెత్తుల రాజేంద్రపాణి తదితరులు పాల్గొని పట్టణ ప్రజలు, ఉద్యోగులు, సకలజనులు ఆయురారోగ్యాలు మరియు అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని పూజలు జరిపి భక్తులకు,ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కౌటాలలో....

**కౌటాల, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**



కౌటాల మండల కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి చింతల మనపల్లి మాజీ ఎంపీపీ దుబ్బుల నానయ్య నయీమ్ కత్తెరసాల శంకర్ ఉమ మహేష్ పాల్గొన్నారు.

## నిర్మల్‌లో....

**నిర్మల్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీ రామ నవమి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. అనంతరం నిర్మల్ జిల్లా హిందూ వాహిని – భజరంగ్ దల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డివిజన్ ఏఎస్పీ రాజేష్ మీనన్, హిందూ వాహిని ప్రాంత సంఘటన మంత్రి యాదిరెడ్డి, ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు యోగేష్ ప్రభు, జాదవ్ విఠల్, హిందూ సంఘాల ప్రముఖులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న

# కంది మౌనా శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ ఏప్రిల్ 6,సూర్య మేజర్ న్యూస్**

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా పట్టణం ఊరూ వాడ ఉత్సాహ భరిత మైంది. ఏగ్రామంలో చూసినా ఆలయాల ముందు చలువ పందిళ్లు భాజా భజంత్రీలు డప్పు చప్పుళ్లు వేద మంత్రాలు సీతారాముల కళ్యాణాలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస



రెడ్డి శ్రీసీతారాముల సేవలో తరించారు. ముందుగా స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలోని ఇస్కాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణాన్ని ప్రత్యక్షంగా తిలకించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి రాంమందిర్‌లో దాదాపు 9 లక్షల రూపాయలతో నిర్మించిన షెడ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అక్కడి నుండి మావల కోదండ రామాలయం ,చాందా (టీ) రామాలయం,భోరజ్ రామాలయం , ఆకోలి రామాలయం, భోరజ్ మండలం పిప్పర్ వాడ,సీసీఐ రామాలయం హస్నాపూర్ రామాలయాలను సందర్శించి శ్రీసీతారాములు విగ్రహాలను దర్శించుకొని ఆయా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హస్నాపూర్ లో నిర్వహించిన పల్లకి సేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,ఎస్టీఎఫ్ డబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముడుపు నళిని రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ ముడుపు ప్రశాంత్ రెడ్డి,గ్రామ నాయకులు సర్పన్ వెంకట్ రెడ్డి,గడ్డం కిష్టా రెడ్డి,కుంట ఉష రెడ్డి,కుంట రవీందర్ రెడ్డి,షేక్ రహీమ్,నాయకులు దాసరి ఆశన్న,నిమ్మల ప్రభాకర్,శ్రీరామ్,ఎల్మ రామ్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండలంలో
## సీతారాముల కళ్యాణం మహోత్సవం

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నీల్వాయి ఆలయంలో మాజీ జెడ్పిటిసి ఆర్ సంతోష్ కుమార్ ,మాజీ సర్పంచ్ గాలి మధు ఆధ్వర్యంలో కొత్తపెల్లి గ్రామ పంచాయతీలో తాళ్ల వెంకట్ గౌడ్, కొమరం రమేష్ వేమనపల్లి గ్రామంలో కుర్రు ఆంజనేయులు తోకల రామచంద్రం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వేద పండితుల మధ్యలో మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**కాసిపేట, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ మేజర్ గ్రామ పంచాయతీలోని హనుమాన్ ఆలయం, అయ్యప్ప ఆలయం, సల్పాల వాగులోని రామాలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. అన్నదానం, వాటర్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణా రెడ్డి, మాజీ జడ్పీటిసి పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, సీనియర్ నాయకులు వాసుదేవ్, సుధాకర్ రెడ్డి, బోయిని తిరుపతి యాదవ్, యువ నాయకులు సుధాకర్, శేఖర్, కుంట అనిల్, సంజీవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు

**కాసిపేట, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. రాముల వారి కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మండలంలోని సోమగూడెం, కాసిపేటలోని కోదండ రామాలయం, రేగూల గూడెం, సల్పాల వాగు, దేవాపూర్, ధర్మారావు పేటలలోని ఆలయాల్లో కళ్యాణ వేడుకలు నిర్వహించారు. భక్తులతో పలు ఆలయాల్లో కిక్కిరిసిపోయాయి. యువకులు, స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, తాగు నీరు పంపిణీ చేయగా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు బందోబస్తు నిర్వహించారు.

### అంగరంగ వైభవంగా జగదభి

# రాములోరి లగ్గం

### - హాజరైన ఎమ్మెల్యే వివేక్, సీపీ అంబర్ కిషోర్ ఝా

**మందమర్రి, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

శ్రీరామనవమిని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని పంచముఖి





ఆంజనేయ ఆలయం సమీపంలోని మిథిల ప్రాంగణంలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ఆదివారం అభిజిత్ సుముహూర్తమున శ్రీ సీతారాముల కళ్యాణ క్రతువును వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచముఖి హనుమాన్ ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ తంతులో సీతమ్మకు చింతాకు పథకం రామయ్యకు పచ్చల హారంతో అలంకరించారు. విష్ణు స్వరూపుడైన శ్రీరామునికి శ్రీ మహాలక్ష్మి ప్రతిరూపమైన సీతమ్మనిచ్చి కన్యాదానం నిర్వహించారు. వేదమంత్రాల మధ్య జగదభి రాముడు సీతమ్మకు మంగళ సూత్రధారణ చేశాడు. కళ్యాణాన్ని తిలకించేందుకు తండోపతండాలుగా భక్తులు తరలిరావడంతో మిథిలా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కన్నుల పండుగగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామికి, రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా లకు వేద మంత్రాల నడుమ ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.



ఈ సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం రజతోత్సవముల శుభ ఆహ్వాన పత్రికను పూజారులతో కలిసి సీపీ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ఆవిష్కరించారు. కళ్యాణం అనంతరం ఐదు వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకలో ఏరియా జిఎం జి దేవేందర్, మాజీ మంత్రి బోడ జనార్ధన్, భాజపా జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, భాజపా చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ దుర్గం అశోక్ తదితరులు దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఈ వేడుకలో సీఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో ఎస్సై రాజశేఖర్ సారథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్, టీం పంచముఖి సభ్యులు, హనుమాన్ మాల ధారన స్వాములు భక్తులకు సేవలందించారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విటల్

**చింతలమానపల్లి, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

మండలం కర్జవెల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం



లో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్సీకి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సీడం గణపతి, చింతలమానేపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఉమ మహేష్, బింకరి నారాయణ, రాజన్న, హనుమాన్ దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**పెంచికల్పేట్ ,ఏప్రిల్06,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్పేట్ మండలంలో ఆదివారం రోజున మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాల వద్ద ఘనంగా శ్రీరామ నవమి వేడుకలని జరిపారు మండలంలోని కొండపల్లి, చేద్వాయిలోని చీకటయ్య



హనుమాన్ ఆలయంలోని మరియు ఎల్కపల్లి రామాలయంలోని ఘనంగా సీత రాములు వారి విగ్రహాలను పూజించి వాటికీ వివాహం జరిపి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామ నామ స్మరనా చేసారు.

## ఘనంగా భాజపా 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని భాజపా నాయకులు మందమర్రి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భాజపా



పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి అధ్యక్షతన పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు డివి దీక్షితులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6వ తారీఖున ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ మంత్రాన్ని సహకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక మొత్తంలో సీట్లను కైవసం చేసుకుని సత్తా చాటుతుందని అన్నారు. ప్రపంచ దేశాలే భారత్ వైపు చూసేలా నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతుందన్నారు. బీజేపీ దేశం కోసం ధర్మం కోసం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్యాల రాయమల్లు, కట్ల తిరుపతి, రోడ్డ మోహన్, మండల నాయకులు బొడ్ల భూపతి, రంగు శ్రీనివాస్, కోలేటి శివ, కే వినయ్, సప్పిడి నరేష్, పారిపెల్లి శ్రీనివాస్, పిల్లి శంకర్, ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు

## మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ చేసిన సహాయ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు.

**నిర్మల్ ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని హిందూ వాహిని, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర వీర హనుమాన్ విజయ యాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు సహాయ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మజ్జిగ, మంచినీళ్ల బాటిళ్ళు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# యూత్ అంతా ఏకమై రామనవమి వేడుక్కై...

**తలమడుగు మార్చ్ 6 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల కేంద్రంలోని యువకులు వారికి సంబంధించిన వారి వారి యూత్ లలో సభ్యులుగా ఉంటూ దాదాపు పదికి పైగా యూత్‌లు ఉండి వినాయకుడి పండుగను అంగరంగ వైభవంగా ఎవరి యూత్ వారు ఒకరి కంటే ఒకరు వేడుకలు



నిర్వహిస్తారు. కానీ శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముడి శ్రీ ఆంజనేయుడు రథసారథులుగా



అంత ఏకమై మండల కేంద్రంలోని ఉన్న యూత్ సభ్యులందరూ ప్రతి యూత్ ఒక్కొక్కరు వారికి తోచిన విధంగా చందాను వేస్తూ, ఎవరి అడగకుండా యువకులే ఇలా చందాను చేసి, యువకులంతా ఏకమై శ్రీరామనవమి వేడుకలను తలమడుగు మండల కేంద్రంలో గుర్తుండిపోయే విధంగా అంగరంగ వైభవంగా ఉదయమే స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి ,రోజంతా ఉపవాసం అంటూ ఆ రాముడికి అంకితమై ప్రత్యేక పూజలు చేస్తూ ,సాయంత్రం శ్రీరాముడి రథయాత్రను తలమడుగు పురవీధులలో డీజే హిందు వాహిని శ్రీరాముడి ,హనుమాన్ పాటలతో నృత్యాలు వేస్తూ వైభవంగా ఎంతో ఆనందంగా ఈ వేడుకలను ముగించారు. గ్రామమంతా శ్రీరాముడి నామస్మరణతో మారి మోగిపోయింది. ఈ కార్యక్రమాన్ని చూసిన తలమడుగు ప్రజలు సైతం యువకుల కార్యక్రమానికి మంత్రముగ్ధులయ్యారు. ఇలాగే కలిసుండాలని ఒక్కటిగా సమస్య వచ్చిన నిలబడాలని వారి సంతోషాలను యువకులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు గ్రామ యువకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# కన్నులపండుగా రాములోరి కళ్యాణం

**తిర్యాణి సూర్య మేజర్**

తిర్యాణి కొమురం భీం చౌరస్తాలో గల రామమందిరంతో పాటు గంభీరావుపేట రామాలయము తలండి రామాలయం నందు శుద్ధ నవమి ఆదివారం రోజున మధ్యహ్నం 12.20ని.లకు పుష్యమి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నం లో వేద బ్రాహ్మణుల సమక్షంలో సీతా రాముల




కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. ఉదయం నుండి ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు ప్రారంభం కాగా...భక్తులందరు విచ్చాసి స్వామి వారి కళ్యాణం కనులారా వీక్షించి ,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వివాహానంతరం అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ వాళ్ళు చేయగా మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు తాళ్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వచ్చిన భక్తులకు ప్రసాదం వితరణ చేపట్టగా, సమ్మక్క సారకాయ పూజారులు బొమ్మగోని సత్య గౌడ్ కరిగంటి బాపులు భక్తులకు అరటి పండ్లు పంపించేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి నామస్మరణ చేస్తూ భజనలు కొనసాగించారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు

**ముధోల్,06ఏప్రిల్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్‌లో శ్రీరామనవమి వేడుకలు ముధోల్ ఉత్సవ కమిటీ,హిందూ వాహిని ఆధ్వ ర్యంలో వైభవపేతంగా ఆదివారం జరిగాయి. ముందుగా శ్రీ రామ మంది రంలో సీతారాముల కళ్యాణం



వేదపం డితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టించారు. హిందు వా హిని, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరా మునికి మంగళ హారతులను చేసి శో భాయాత్రను ప్రధాన వీధుల గుండా డీ జే సౌండ్ల మధ్య యువకుల నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నా యి. జైశ్రీరామ్.. జైశ్రీరామ్ రామలక్ష్మ ణ జానకి జై భోలో హనుమానుకి అంటూ శోభయాత్రను కొనసాగించారు. శోభయాత్రలో ముధోల్ ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ హాజరై శ్రీరాము నికి ప్రత్యేక పూజలను చేసి మొక్కల ను చెల్లించుకొని, భక్తిపాటల పైన ఎ మ్మెల్యే డ్యాన్స్ చేసి యువకులను ఉత్తేజపరిచారు. అదేవిధంగా శ్రీరామ నవమి సందర్భంగా ముధోల్ చైతన్య యూత్, మున్నూరు కాపు సంఘం, ఓంకార్ యూత్ ఆధ్వర్యంలో పలు ప్రధాన కూడళ్ల వద్ద మజ్జిగ ఏర్పాట్లను చేశారు. అనంతరం శ్రీ రామాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్య క్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా ముధోల్ సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో ముధోల్ ఎస్సై సంజీవ్, ట్రేని ఎస్సై శ్రావణి, 35 మంది పైగా పోలీస్ సిబ్బం ది, బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## బా.జ.పా. జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాల్వాయి.

**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణం సర్సిల్క్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాజపా జెండా ఎగురవేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాల వలన భారతీయ జనతా పార్టీ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని, గ్రామ గ్రామాన, వీధి వీధిన భారతీయ జనతా పార్టీ వికసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, విశ్వేశ్వర్ రావు, సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, హన్మంత్ రావు, చిలువేరు ప్రవీణ్, సూర సందీప్, చిప్పకుర్తి శ్రీనివాస్, ముంజం మోహిని, అర్జున్, కొండ



తిరుపతి, జ్యోతిష్ బాబు, సాయి, సంతోష్, శ్రీనివాస్, సదానందం, ముంజం రవి త ది త ర ు ల ు పాల్గొన్నారు.

# ఘనంగా సార్ల ఎల్లయ్య స్మారక క్రికెట్ పోటీలు

## - విజేతలకు బహుమతులు ప్రధానం

**మందమర్రి, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్.**

దివంగత సార్ల ఎల్లయ్య స్మారక క్రికెట్ పోటీలను రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో వారి కుటుంబ సభ్యులు



ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్ (వి) మైదానంలో ముందుగా ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన కపిల్ టీం, ప్రశాంత్ టీం, శేఖర్ టీం, వినోద్ టీం, హర్ష టీం లు పాల్గొనగా, ఐపిఎల్ తరహాలో హోరాహోరీగా జరిగిన పోటీల్లో శేఖర్ టీం పై ప్రశాంత్ టీం విజయం సాధించింది. విజేతగా నిలిచిన ప్రశాంత్ టీం 5వేల రూపాయలు నగదుతో పాటు మెమొంటో అందించగా, రన్నర్ గా నిలిచిన శేఖర్ టీంకు 2 వేలు నగదు మెమొంటో అందజేసి, మిగతా టీం కెప్టెన్ లకు మెమొంటోలు అందచేశారు. విజేతలకు ఏకలవ్య ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల సంఘం ప్రధాన కార్యదర్శి, నిర్వాహకులు సార్ల మల్లమ్మ, సమ్మక్క, రాజమల్లు, సమ్మయ్య, కుమార్, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ

# 46వ ఆవిర్భావ దినోత్సవం

**సోన్, ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్:**

బిజెపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోన్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ బలోపేతానికి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ముత్కపల్లి నరేష్, అల్లూరి నర్సారెడ్డి, బీజేపీ బూత్ అధ్యక్షులు గణేష్, ఓరుగంటి నరసయ్య, పత్తి రంజిత్, గడ్డం నర్సయ్య, సంతోష్, జక్క రాజేశ్వర్, దాసరి శ్రీనివాస్, అమృత్, అడ్వాల్ రాజు, అన్వేష్, దాసరి రాజు, సింగరపు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి రాజీనామా

## - త్వరలోనే బిజెపి పార్టీలో చేరిక

**జైపూర్,ఏప్రిల్ 06,సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి రాజీనామా చేస్తూ మాజీ మండల



అధ్యక్షులు రామగిరి రాము త్వరలోనే బిజెపి పార్టీలో చేరనున్నట్టు తెలిసింది. జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన రాము అనే వ్యక్తి గత మూడు సంవత్సరాల క్రితం మండల అధ్యక్షులుగా బాధ్యతలు కొనసాగిస్తూ తన మండలంలో బలహీన పడుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ఉత్తేజ పరిచి యువకులలో ప్రజలలో చైతన్యం నింపాడు. మండలంలోని వివిధ గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేసి ఏబిసిడి వర్గీకరణ గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. అణగారిన వర్గాలకు అంటరానితనం గురించి వివరించి ఎవరి దగ్గర ఎలా ప్రవర్తించాలో తెలియజేశారు. ఇతర ప్రాంతాలతో పాటు తను నివసించే గ్రామంలో కొందరికి సహాయాలు చేస్తూ సేవలు అందించారు,తన వంతుగా ఉద్యమంలో నడుస్తూ ఎస్సీ వర్గీకరణ సాధించడంలో కృషి చేశాడు,అలాంటి వారు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని వదిలి బిజెపి పార్టీలో ఎందుకు చేరుతున్నాడో తెలియాల్సి ఉంది.

## ఘనంగా బిజెపి పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 06, సూర్య మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం రమకృష్ణాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని బూతులలో బూత్ అధ్యక్షుల చేత జెండా ఆవిష్కరించడం జరిగింది సందర్భంగా క్యాతాన్ పల్లి మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఠాకూర్ ధన్ సింగ్ జెండా ఆవిష్కరించారు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి



చెందిందని అన్నారు సూపర్ బజార్ చౌరస్తాలో సీనియర్ నాయకులు సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ అరుమూళ్ళ పోశం సీనియర్ నాయకులు బంగరి వేణుగోపాల్ వేముల అశోక్ కుమ్మరి రాం కిషోర్ ముద్దసాని శ్రీనివాస్ కళాధర్ రెడ్డి వైద్య శ్రీనివాస్ కట్ట ఈశ్వర చారి సంతోష్ రామ్ నాయక్ పాకాల శ్రీలత శెట్టి రమేష్ పిట్టల రమేష్ మోతుకూరి దేవేందర్ మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.